

19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 7 నవంబర్ 2025 పేజీలు 9


## జూబ్లీహిల్స్‌లో కొల్లాపూర్ వలస ప్రజల

# ఆత్మీయ సమ్మేళనం

**మంత్రి జూపల్లి కృష్ణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఘన మద్దతు**





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచార వేడి రోజురోజుకూ మరింత జోరుగాంచుతోంది. ఈ నేపథ్యంలో, మంత్రి జూపల్లి కృష్ణ రావు ఆధ్వర్యంలో, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా "కొల్లాపూర్ నియోజకవర్గ వలస ప్రజల ఆత్మీయ సమ్మేళనం" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కొల్లాపూర్ వలస కుటుంబాలు పాల్గొనడం విశేషం."కొల్లాపూర్ వారికి జూబ్లీహిల్స్ లో నిలదొక్కుకునే బాట వేసిన కుటుంబం మాది" నవీన్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడిన నవీన్ యాదవ్ భావోద్వేగంగా స్పందిస్తూ మిగతా 2లో

## యాదవులు, గౌడ్‌లు

# వేరుకాదు

- అందరం బలహీన వర్గాల బిడ్డలం
- ఐకమత్యంతో ముందుకు సాగుదాం
- గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పొన్నం ప్రభాకర్




వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: యాదవులు, గౌడ్‌లు అందరూ బలహీన వర్గాల బిడ్డలేనని, అందరూ కలిసి ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో గౌడ ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. మిగతా 2లో



## సూరజ్ నగర్‌లో ఎమెల్యే పర్యటన!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం లోని కవాడిగూడ డివిజన్ దోమలగూడలో ని సూరజ్ నగర్లో లింకు బ్రిడ్జ్ పనులను పర్యవేక్షించి సూరజ్ నగర్ బస్తివాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ మరియు మంచినీరు విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠా గోపాల్ గారు బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వల్లల శ్యామ్ యాదవ్, కార్యదర్శి సాయి కృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, రామచందర్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, రాజశేఖర్ గౌడ్, రాజేష్, ప్రభాకర్, వల్లాల రవి, సాయి గౌడ్, శ్రీహరి, వేణు, సాగర్, దుర్గ శ్రీనివాస్, హరీష్ యాదవ్, విజయ్, రాజు యాదవ్, మల్లేష్, సంతోష్, బస్తివాసులు, నరసింహ, అంజన్న, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఉచ్చులో చిక్కుకోకుండా జాగ్రత్తలు పాటించాలి




**రాచకొండ కమిషనరేట్ సైబర్ క్రైమ్ డిసిపి నాగలక్ష్మి**

ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు మహిళలను ,విద్యార్థులను సీనియర్ సిటిజన్స్ ను లక్ష్యంగా చేసుకుంటూ జరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోకుండా జాగ్రత్తలు పాటించాలని రాచకొండ కమిషనరేట్ సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి సూచించారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోఆపరేటివ్ బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సైబర్ క్రైమ్ నేరాలపై నాగోల్ పోలీస్ స్టేషన్ సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ నాగలక్ష్మి హాజరయ్యారు. డీసీపీ మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజం పూర్తిగా డిజిట లైజేషన్ దిశగా సాగుతోందని, అయితే అదే సమయంలో సైబర్ నేరాలు కూడా భారీగా పెరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో

### జూబ్లీహిల్స్‌లో కొల్లాపూర్ వలస ప్రజల

# ఆత్మీయ సమ్మేళనం






**మొదటిపేజీ తరువాయి...** ఒకప్పుడు పొట్టచేత పట్టుకుని పట్నానికి వచ్చిన అనేక కుటుంబాలు కొల్లాపూర్ ప్రజలు. బతుకు బండిలో పూలు, పండ్లు, చేపల వ్యాపారాలు చేసుకునే అవకాశాలు కల్పించడంలో మా కుటుంబం పోషించిన పాత్ర నాకు గర్వకారణం. ఇదే సందర్భంలో ఆయన తన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ను స్మరించారు: సర్కారు అనుమతులు లేకపోయినా, ఎక్కడైనా అడ్డంకులు వచ్చినా ం మా నాన్న ముందుకు వచ్చి వలస కుటుంబాలకు ఇళ్ల స్థలాలు, వ్యాపార సదుపాయాలు, బజార్ స్థలాలు ఇచ్చి నిలదొక్కుకునే బాట వేశారు. సేవ అనేది మా కుటుంబ రక్తంలో ఉంది%ా% అదే కాంగ్రెస్ ఆత్మ. ప్రజల చప్పట్ల నడుమ నవీన్ యాదవ్ అన్నారు: జూబ్లీహిల్స్ లో మనమంతా ఒక్కటై ఉన్నాం. ఈసారి మనందరి చేతులతోనే కాంగ్రెస్ జెండా ఎగరబోతుంది."

"నవీన్ మీ స్వరం, మీ భవిష్యత్తు" మంత్రి జూపల్లి కృష్ణ రావు

ఈ సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రజల కష్టపడి సంపాదించే ధైర్యాన్ని ప్రశంసించారు: కొల్లాపూర్ ప్రజలు నమ్మకమైన వారు, శ్రమే ఆయుధం. అలాంటి ప్రజలకు మీ సమస్య వినగల నాయకుడు అవసరం ఆ నాయకుడు నవీన్ యాదవ్ అని మరింత స్పష్టం చేశారు: నవీన్ మీ ముందుండి ఉంటే, జూబ్లీహిల్స్ లో మీ గొంతు ప్రభుత్వం వినకుండా ఉండదు. మనం ఏకమై కదిలితే విజయం మనదే."

సమ్మేళనం హర్షాతిరేకంగా మారిన క్షణాలు

నవీన్ యాదవ్ ప్రసంగం ముగిసిన వెంటనే వేదిక నినాదాలతో మారుమోగింది. జయహో నవీన్ యాదవ్!""జయహో కాంగ్రెస్!" అని కొల్లాపూర్ వలస ప్రజలు ఆవేశం, ప్రేమ, నమ్మకం కలిపిన శబ్దంతో నినదించారు. కార్యక్రమం





ముగిసే సమయానికి జూబ్లీహిల్స్ లో ఎన్నికల సమీకరణ మార్పు స్పష్టంగా కనిపించింది. మొత్తం మీద ఈ ఆత్మీయ సమ్మేళనం జూబ్లీహిల్స్ లో వలస కుటుంబాల ఓటు ఆధారంలో కాంగ్రెస్ పట్టు మరింత బలపడుతున్న సంకేతంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

### యాదవులు, గౌడ్‌లు

# వేరుకాదు

**మొదటిపేజీ తరువాయి...** ఈ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ యాదవులు, గౌడ్‌లు వేరు కాదని, అందరూ బలహీన వర్గాల బిడ్డలేనని తెలిపారు. అందరం కలిసి ఐక మత్యంతో ముందుకు సాగి ఉన్నత స్థానాల్లో ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బలహీన వర్గాల బిడ్డకు అవకాశం వచ్చినప్పుడు మనమంతా ఐకమత్యంగా ఉండి గెలిపించుకోవాలని సూచించారు. సర్వాయి పాపన్నగౌడ్ స్ఫూర్తితో బలహీన వర్గాల బిడ్డ నవీన్ యాదవ్‌ను గెలిపించుకోవాలన్నారు. నవీన్ యాదవ్ స్థానికుడు, విద్యావంతుడు, జూబ్లీహిల్స్ అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని మంత్రి పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు గౌడ సంఘాలు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించాయి. ఈ సమ్మేళనంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు సినీ నటుడు సుమన్, హస్త కళల కార్పొరేషన్ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణగౌడ్, బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, చిన్న శ్రీశైలం యాదవ్, ఇతర ముఖ్య నేతలు, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధితో ఉన్నతులుగా ఎదగాలి

### బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సమాజ ఉన్నతిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనదని, స్వయం ఉపాదితో వారు ఉన్నతులుగా ఎదిగి కుటుంబ పోషణలో భాగ స్వాములు కావాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. గురువారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిదిలోని సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ – 2లో హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని కార్పోరేటర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీలత, చైర్మన్ వరలక్ష్మి, డైరెక్టర్ రవీందర్, భగవంతరెడ్డి, రవీందర్, సెక్రటరీ భాను, కాలనీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, హరిహరపురం కాలనీ అధ్యక్షులు శంకరయ్యగౌడ్, బిజెపి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్దన్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచ్చులో చిక్కుకోకుండా జాగ్రత్తలు పాటించాలి

**మొదటిపేజీ తరువాయి...** అప్రమత్తంగా లేకపోతే సైబర్ నేరగాళ్లు మానసికంగా, ఆర్థికంగా తీవ్ర నష్టానికి గురిచేస్తారు. చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి మోసాలనుండి దూరంగా ఉండవచ్చు అని ఆమె పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ ప్రతినెల తమ పెన్షన్ ఇతర ఆర్థిక లావాదేవీలతో పాటు తమ ఖాళీ సమయం లో మొబైల్స్, ఇంటర్నెట్ వినియోగించడం పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు వారినే ప్రధాన టార్గెట్‌గా చేసుకుంటున్నారని, ఎక్కువ లాభాలు వస్తాయంటూ పెట్టుబడి లింకులు పంపడం, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మోసం చేయడం, బ్యాంకు సిబ్బంది లేదా పోలీసులమని చెప్పి వ్యక్తిగత వివరాలు దోచుకోవడం వంటి పద్ధతులతో మోసాలు జరుగుతున్నాయని ఆమె వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీలు హరికృష్ణ ఏకే ప్రసాదులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.1200 కోట్ల మేర సైబర్ మోసాలు జరిగాయని, దేశవ్యాప్తంగా గ తేడాది సుమారు రూ.18 వేల కోట్ల రూపాయల ఆర్థిక దోపిడీ నమోదైందని తెలిపారు. గుర్తు తెలియని ఫోన్ కాల్స్‌కు స్పందించరాదని, లింకులు క్లిక్ చేయరాదని, అనుమానాస్పద మెసేజీలను వెంటనే తొలగించాలని సీనియర్ సిటిజన్స్ కు సూచించారు.మొబైల్, ల్యాప్‌టాప్ వినియోగంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. వ్యక్తిగత బ్యాంక్ వివరాలు, ఓటిపిలను ఎవరితోనూ పంచుకోవద్దని వారు హెచ్చరించారు.ఏమాత్రం ఆద మరిచినా నుండి వెళ్లిపోయిన సొమ్ము తిరిగి రావడం ఎన్నో ఇబ్బందులు తలెత్తినప్పటికీ కూడా కష్టంగా ఉందని దీనిని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా జాగ్రత్తతో మెలగాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న పోలీసు అధికారులు కూడా అవగాహన సదస్సులో పాల్గొన్న మహిళలకు విద్యార్థులకు సీనియర్ సిటిజన్స్ కు సైబర్ భద్రతపై వివర ణాత్మకంగా సూచనలు అందించి, ప్రజల్లో అవగాహన పెంచే దిశగా పలు సలహాలు ఇచ్చారు. రాచకొండ సైబర్ క్రైమ్ ఏ సి పి శివశంకర్ మాట్లా డుతూవృద్ధులు ఆర్థికంగా స్థిరంగా ఉండటంతో మోసగాళ్ల ప్రధాన టార్గెట్‌గా మారు తున్నారని పేర్కొన్నారు. ప్రజల్లో సైబర్ అవగాహన పెంచే లక్ష్యంతో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రతి బుధవారం "సైబర్ జాగ్రూక్తా దివాస్" నిర్వహి స్తున్నామని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలు పూర్తి అవగాహనతో సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, రాచకొండ సైబర్ క్రైమ్ ఏసీపీ శివశంకర్. నాగోలు సీఐ మక్బూల్ జానీ, సైబర్ క్రైమ్ సిఐ నరేష్, నాగోలు ఎస్ఐ శివనాగప్రసాద్, రమేష్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, సీనియర్ సిటిజన్. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల పౌరులు జాగ్రత్తగా ఉండాలి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసైబర్ నేరాలపట్ల ప్రతి పౌరుడు జాగ్రత్తగా ఉండాలని కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. సైబర్ నేరాల విషయంలో పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. హయత్‌నగర్ డివిజన్ శారదానగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కార్పోరేటర్ ముఖ్య అతిధిగా హాజరై ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, ఓటిపిలు, బ్యాంక్ వివరాలను ఎవరితోను పంచుకోవద్దని ఇటువంటి నేరాల నుంచి రక్షణ పొందేందుకు సైబర్ అవగాహన చాలా అవసరమని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలీస్ విభాగం ప్రతినిధులు హరిక్రిష్ణ, శివశంకర్‌గౌడ్, రామక్రిష్ణ, లక్ష్మినారాయణ, నరేష్‌కుమార్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# సెమీకండక్టర్ హబ్‌గా భారత్

**గీతం కార్యశాల ప్రారంభోత్సవంలో ఐఐటీ భువనేశ్వర్ ప్రొఫెసర్ ఆశాభావం**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :భారతదేశం ప్రపంచ సెమీకండక్టర్ హబ్‌గా మారే దిశగా క్రమంగా పురోగమిస్తోందని ఐఐటీ భువనేశ్వర్ లోని ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.విజయ శంకర్ ఆశాభావం వ్యక్తపరిచారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధస్సు/మెషీన్ లెర్నింగ్- 5జీ నుంచి 6జీకి నడిచే కమ్యూనికేషన్, అనుసంధానించిన ఇంటెలిజెన్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాలను గురువారం ఆయన జ్యోతి ప్రజ్వలతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ విజయ శంకర్ మాట్లాడుతూ, 28 నుంచి 22 నానోమీటర్ల వంటి అధునాతన నోడ్ లలో కొత్త సౌకర్యాలు వస్తున్నందున, భారతదేశ సెమీకండక్టర్ తయారీ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. '2028 నాటికి మన మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ లకు శక్తినిచ్చే స్వదేశీ తయారీ చిప్ లు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లను కలిగి ఉంటామని ఆశిస్తున్నాం. టాటా ఎలక్ట్రానిక్స్ వంటి పరిశ్రమ బలమైన భాగస్వామ్యంతో, భారతదేశం ప్రపంచ సరఫరా గొలుసు (సప్లయ్ చైన్)లో కీలక పాత్ర పోషించనుందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థ కృత్రిమ మేధస్సు, సమాచార, వైద్య, ఉపగ్రహ, రక్షణ రంగాలలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. బలమైన తయారీ సౌకర్యాలు నెలకొల్పాక, భారతదేశం వికసిత్, ఆత్మనిర్భర్ భారత్ (అభివృద్ధి చెందిన, స్వావలంబన దేశం)గా మారే దిశగా ముందుకు సాగుతోందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ఛార్జ్ డైరెక్టర్, ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె. మంజునాథాచారి గీతంలోని కమ్యూనికేషన్ టెక్నాలజీ, పరిశోధన మౌలిక సదుపాయాలను వివరించారు. అధునాతన ప్రయోగశాలలు, లైసెన్సు పొంది సాంకేతికతను గీతం వినియోగిస్తోందని, ఆయా సదుపాయాలను వివిధ వర్సిటీల నుంచి వచ్చిన విద్యావేత్తలంతా సందర్శించి, తగు సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి, 5జీ, 6జీలో తాజా పరిణామాలను సమగ్రంగా పరిశీలించమని సదస్యులను ప్రోత్సహించారు. ఏఐ/ఎంఎల్ తదుపరి తరం కమ్యూనికేషన్ వ్యవస్థలను ఎలా మారుస్తుందో అర్థం చేసుకోవడానికి విద్యావేత్తలు, పరిశ్రమలను ఒకచోట చేర్చడమే ఈ కార్యశాల లక్ష్యమని కన్వీనర్ డాక్టర్ సీహెచ్. ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ రెండు రోజుల వర్క్ షాపులో ఐఐటీలు, ఇస్రో, డీఆర్ డీవో, ఇతర సంస్థల నుంచి ప్రముఖ వక్తలు నైపుణ్యోపన్యాలు చేయనున్నారు.

# వైభవంగా దీపావళి స్నేహ మిలన్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: అగర్వాల్ సమాజ్ మురళీనగర్ శాఖ దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమం మురళీనగర్‌లోని సంకట్ మోచన్ హనుమాన్ ఆలయం సమీపంలో వైభవంగా జరిగింది. శాఖ మంత్రి దినేష్ కుమార్ కేడియా ప్రకటన ప్రకారం, కార్యక్రమంలో మొదటగా భగవాన్ అగ్రసేన్‌జీ యొక్క 18 గోత్రాల ప్రకారం 18 హారతి పల్లెములతో మహాహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, సలహాదారు బద్రివిశాల్ బన్సల్, మంత్రి వికాస్ కిసాన్, కోశాధికారి అచల్ గుప్తా హాజరయ్యారు. కార్యక్రమంలో, శాఖ సీనియర్ సభ్యులు ప్రమోద్ కేడియా, కరోడీమల్ నర్సింగ్‌పురియా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తాకు స్వాగతం పలికారు. బద్రివిశాల్ బన్సల్‌ను విశ్వనాథ్ షాబాజ్‌పురియా, హరికిషన్ మిట్టల్ సత్కరించారు. శాఖ అన్ని పదాధికారులు వికాస్ కిసాన్, అచల్ గుప్తాలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనిరుధ్ గుప్తా సభ్యులందరినీ సభ్యత్వ ప్రచారంలో చేరి సభ్యుల సంఖ్యను పెంచాలని కోరారు,. ప్రమోద్ కేడియా శాఖ పదాధికారులకు, సభ్యులకు శాఖ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సభ్యుల హాజరును బట్టి 10 వెండి నాణేలను లక్కీ డ్రాలో ఉంచారు. శాఖలో అదనంగా సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో గాయకుడు మనోజ్ శర్మ పాత సినిమా పాటలతో అందరినీ ఎంతగానో అలరించారు. అగర్వాల్ సమాజ్ మురళీనగర్ శాఖ కార్యాలయంలో దీపావళి స్నేహ మిలన్ సందర్భంగా తెలంగాణ రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌కు శాఖ సీనియర్ సభ్యులు కరోడీమల్ నర్సింగ్‌పురియా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు దినేష్ షాబాజ్‌పురియా, ఉపాధ్యక్షులు మహేంద్రకుమార్ సింగానోడియా, మంత్రి దినేష్ కుమార్ కేడియా, సహ మంత్రి ముఖేష్ గోయల్, కోశాధికారి ఉమేష్ అగర్వాల్, మాజీ అధ్యక్షులు రాజేంద్ర భల్వాలే, కార్యవర్గ సభ్యులు రాకేష్ నర్సింగ్‌పురియా, ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ అగర్వాల్, గౌరవ మంత్రి వికాస్ కేషాన్, కోశాధికారి అచల్ గుప్తా, సలహాదారు బద్రివిశాల్ బన్సల్, ప్రమోద్ కేడియాలను సీనియర్ సభ్యులు కరోడీమల్ కార్యవర్గ సభ్యులు సత్కరించారు.

# 'పొత్తూరి' సంపాదకీయాలు 'ప్రకాశ కిరణాలు' ఆవిష్కరణ!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ సభ త్యాగరాయగానసభలో జరిగింది. సాహితీకిరణం మాసపత్రిక, సాహిత్యసంస్థ వ్యవస్థాపకులు పొత్తూరి సుబ్బారావు రచించిన వ్యాస సంపుటి ' ప్రకాశ కిరణాలు' (సంపాదకీయాలు)ఆవిష్కరణ సభ జరిగింది. రిటైర్డ్ డా.కేవీ రమణాచారి(రిటైర్డ్ ఐఏఎస్)ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డా.పి.విజయబాబు(ఆంధ్రప్రభ పూర్వ సంపాదకులు), శిరోమణి డా.'వంశీ'రామరాజు, 'నేటినిజం' బైసాదేవదాసు, సినీగేయరచయిత మౌనశ్రీమల్లిక్, వ్యాఖ్యాన కళాప్రవీణ పెద్దూరి వెంకటదాసు(కవి/రచయిత), ఆధ్యాత్మికవేత్త డా.పి.లలితవాణి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'బాల్యం'-అనే అంశంపై కవిసమ్మేళనం జరిగింది. ఎన్వీరఘువీర్ ప్రతాప్, గజవెల్లి దశరథరామయ్య, కడియాల ప్రభాకర్‌రావు,శిష్ట్లా మాధవి, డి.పంకజామల్లిక్, కందేపి రాజ్యలక్ష్మి,యం.అరుణకుమారి..20మంది కవులు, కవయిత్రులు కవితాగానం చేసారు!వీవీరాఘవరెడ్డి(జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్,వ్యవస్థాపక కార్యదర్శి) ఈ వేడకను సమన్వయం చేసారు. రచయిత వీయస్‌వీ ప్రసాద్(తణుకు)కు ఈ పుస్తకాన్ని సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు అంకితం ఇచ్చారు.

## కనీస మౌలిక వసతులు కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : వినోద్ కుమార్ గౌడ్

**-గుంతల రోడ్లపై బిజెపి నిరసన -అధ్వానంగా మారిన కెపిహెచ్బి రోడ్లు - మరమ్మతులు చేపట్టాలని డిమాండ్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారీ వర్షాల కారణంగా అస్తవ్యస్తమైన రోడ్లను గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించారు. కెపిహెచ్బి రోడ్ నెంబర్ -1, సితార హొటల్ హైటెక్ సిటీ వైపు వెళ్లే రద్దీ రోడ్లపై ఏర్పడిన ప్రమాదకర గుంతలు, తద్వారా హెవీ ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా హైదరాబాద్ మహానగరం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఆరోపించారు. గుంతలు పడి నెలల గడుస్తున్నా, ప్రమాదాలు జరిగి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడంలేదంటూ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా పాలకులు మారి రోడ్లపై దృష్టి సారించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ నాయకులను తిరగనివ్వబోమని ఈ సందర్భంగా వినోద్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భగవంత్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్, గుప్త తదితరులు పాల్గొన్నారు.

# 150 ఏళ్ల 'వందే మాతరం' - స్వాతంత్ర్యోద్యమానికి ప్రాణం పోసిన నినాదం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఈ నెల 7వ తేదీతో దేశభక్తి స్వర గానమైన 'వందే మాతరం' గీతం పుట్టి 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పదేళ్ల చిన్నారి పుట్టా కేదార్ రామ్ రూపొందించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. చిన్న వయస్సులోనే ఇతిహాస గీతానికి ఇచ్చిన అర్థవ్యాఖ్య అనేకమంది ప్రశంసలు అందుకుంటోంది.దేశ భావాలను మేల్కొలిపిన గీతం

"వందే మాతరం" ు ఈ రెండు పదాలు భారతీయుల హృదయంలో దేశభక్తి, ఆత్మగౌరవం, త్యాగం వంటి అమూల్య భావాలను నింపాయి. ఈ గీతం కేవలం పదాలు మాత్రమే కాదు%౯ా% అది ఒక చైతన్య జ్యోతి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ప్రజలలో జ్వాల వెదజల్లిన నినాదం.వందే మాతరం ఎలా పుట్టింది? రచయిత: బంకిమ్ చందర్ చట్టోపాధ్యాయ, సంవత్సరం: సుమారు 1870, సందర్భం: ఆయన రాస్తున్న 'ఆనందమఠము' నవల కోసం,భావరూపం: మాతృభూమిని ఆది శక్తి / దేవీ రూపంలో ప్రతిబింబిస్తూ ఈ గీతం మొదట బెంగాలీ మరియు సంస్కృతం మిశ్రమ భాషలో రాయబడింది. ప్రజల్లోకి చేరిన వెంటనే ఇది స్వాతంత్ర్యోద్యమానికి నినాద శక్తిగా మారింది.స్వాతంత్ర్య పోరాటంలో వందే మాతరంసంవత్సరం ఘటన1905 బంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమంలో "వందే మాతరం" దేశవ్యాప్తంగా మార్మోగింది.1906 కోల్‌కతాలో జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశంలో ఈ గీతాన్ని అధికారికంగా ఆలపించారు.స్వాతంత్ర్య యుగమంతా ర్యాలీలు, నిరసనలు, జైలు గోడల మధ్య వందే మాతరం దేశభక్తి జ్వాలగా దహనమైంది.

లాలా లజపతిరాయ్, బాల గంగాధర్ తిలక్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లాంటి మహనీయులు ఈ నినాదాన్ని ప్రజల్లోకి ప్రేరణగా తీసుకువచ్చారు.

అయితే జాతీయ గీతం ఎందుకయ్య లేదు?స్వాతంత్ర్యం తర్వాత జాతీయ గీతం నిర్ణయించేటప్పుడు,వందే మాతరం లోని కొన్ని చరణాలు దేవీ రూపకాలు కలిగి ఉండడంతో, అన్ని మతాల ఆమోదం కోసం జన గణ మనను అధికారిక జాతీయ గీతంగా ప్రకటించారు. అయితే, వందే మాతరంకు 'జాతీయ గీతిక' హోదా ఇచ్చిన విషయం ముఖ్యమైనది.చిన్నారి కేదార్ రామ్ వీడియోకి ప్రశంసల వరదఈ చారిత్రక గీతం మూలాలు, ప్రాధాన్యం, దేశ చైతన్యంలో దీని పాత్రను సున్నితంగా వివరించినందుకు కేదార్ రామ్ పై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తరం మారినా దేశభక్తి విలువ మరవకూడదు. చిన్నారుల్లో ఈ అవగాహన చాలా గొప్ప విషయం." ు అని పలువరు అభిప్రాయపడ్డారు.




**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT AT HAYATHNAGAR.**

O.S.NO. 886 of 2025

Between:
Kundeti Vinod Kumar and others ... PLAINTIFFS

A N D

1. The Tahsildar, Hayathnagar Mandal, R.R. District.At: Hayathnagar (Village & Mandal). ...DEFENDANT No.1
2. All Concerned ...DEFENDANT No.2

To
ALL CONCERNED

Please take notice that the Plaintiffs herein filed the above suit against Tahsildar Hayathnagar Mandal and All concerned for Declaration to declare the Plaintiffs as the legal heir of LateKundeti Gangaram and late K.Savithri Bai. The above case is posted to 10-11-2025 for your appearance.

Therefore the general public hereby informed that if anybody having objections you may appear before the Hon'ble Prl. Junior Civil Judge Court, At: Hayathnagar on 10-11-2025 at 10.30 A.M either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte

(BY ORDER OF THE COURT)
**T. Eshwar Goud,** Advocates.
Office at Plot No.274, Shanti Nagar, Hayathnagar, Vanasthalipuram, R. R. Dist.
Phone: 8297197166
Counsel for the Plaintiffs.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT: KUSHAIGUDA.**

O.S. No. 782 of 2025.

Between,
Adama Yadagiri & others. ..Plaintiffs

And

1. All Concerned,
2. The Tahsildar, Alwal Mandal, ...Defendants

To,
All Concerned

The General Public are hereby informed that the above suit is filed against you for Declaration seeking that the plaintiffs are the only Legal Heirs of A. Neelavathi who died intestate on 23-12-2016 who was the owner of the Residential House Bearing No.1-23-145 (Old House No.23-109/2), On Plot No.2, in Sy. Nos. 325 & 326, Admeasuring 150 Sq.yds., or equivalent to 125.4 Sq. Mtrs., Grouund Floor with built up area 100.00 Sq.Feet, (ACC), Situated at Bhoodevi Nagar, Venkatapuram, Alwal Village & Mandal, Under Greater Hyderabad Municpal Corpportaion, Alwal Cirlcle, Medchal-Malkaigiri District, The above case is posted on 26-11-2025 for your appearance. If anybody is having any objections / Claim in respect of the above suit may appear before the Hon'ble Court on 26-11-2025 at 10:30 A.M in person or through Advocate, failing which the matter will be decided ex-parte.

//By the order of Hon'ble Court//
**T.RATHNAIAH,**
A.Ramesh, S.k.jahangeer, Sameena Banu T.Avinash & P Raiesh
ADVOCATES.
#304, Haripriya Complex, 2nd Floor, Habsiguda 'X' Road, Hyderabad-07. T.S.,
Cell: 9849484391

## నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికిన తెలుగు యువత నాయకులు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి లండన్ లోని ప్రతిష్టాత్మక ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరక్టర్ (ఐఓడీ) సంస్థ నుంచి డిస్టింగ్విష్ట్ ఫెలోషిప్ అవార్డు, హెరిటేజ్ ఫుడ్స్ ఎండి హెూదాలో ఆ సంస్థకు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పొరేషన్ గవర్న న్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును అందుకొని గురువారం హైదరాబాదు కు వచ్చారు. నగరానికి విచ్చేసిన ఆమెకు, తెలంగాణ రాష్ట్ర తెలుగు యువత అధ్య క్షుడు డా.పొగాకు జైరామ్ చందర్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలుగు యువత ప్రతినిధులు అవి నాష్ రెడ్డి, అన్వేష్, యలమంచి శివ, ఆర్కే చౌదరి, ప్రణయ్ చంద్ర, చందుచౌదరి, రూపేష్, నాగసాయి, శివానంద్, యశ్వంత్, హేమంత్, ఉత్తేజ్, గోపినాథ్, రఘు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరికి పెళ్లి ఆహ్వాన పత్రిక అందజేత

ఈ నెల 7వ తేదీన మల్కాజిగిరిలో జరగ నున్న తన వివాహానికి హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరేష్ ముదిరాజ్ వివాహం వివాహం పురస్కరించుకుని %చీతీ% ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పెళ్లి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ వివాహానికి రానున్నట్లు నరేష్ తెలిపారు.





## 13 గంటల పాటు అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా చేసిన డాక్టర్ శ్రీధర్ కస్తూరి



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : 58 సంవత్సరాల వ్యక్తికి గుండె ప్రధాన రక్తనాళం అయోటాలో అన్యురిజంతో పూర్తిగా బ్లాక్ డాక్టర్ శ్రీధర్ కస్తూరి నేతృత్వంలో 13 గంటల పాటు అరుదైన శస్త్రచికిత్స విజయవంతంబేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ హార్ట్ ఇనిస్టిట్యూల్ ఆధ్వర్యంలో 58 సంవత్సరాల వయస్సున్న వ్యక్తికి గుండెకు రక్తసరఫరా చేసే ప్రధాన రక్తనాళంలో ఆన్యురిజంతో ఆయోర్టాలో ఏర్పడిన బ్లాక్ ను ఎండోవాస్క్యులర్ పద్ధతిలో 13 గంటల పాటు శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడగలిగామని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, హెచ్ ఓడి కార్డియాలజీ మరియు కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ శ్రీధర్ కస్తూరి తెలిపారు.

గురువారం కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీధర్ కస్తూరి ఈ ఆరుదైన శస్త్రచికిత్సకు సంబంధించిన విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వరంగల్ కు చెందిన 58 సంవత్సరాల వ్యక్తి గుండెకు రక్తం సరఫరా చేసే ప్రధాన రక్తనాళం ఆయోర్డాలో ఆన్యురిజంతో బ్లాక్ ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో మొదట మరో హాస్పిటల్కు వెళ్లి చికిత్స తీసుకున్నా ఫలితం లేకపోవడంతో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్కు రావడంతో డాక్టర్ శ్రీధర్ కస్తూరి నేతృత్వంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు, కార్డియాక్ సర్జన్లు, ఆనస్థీషియా బృందం సమిష్టిగా ఈ ఆరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.

ఈ కేసులో ఆన్యురిజంతో ఆయోటా మొత్తం బ్లాక్ అయింది. ఆయోటాలో 13.5 సెంటీమీటర్ల మేర ఆన్యురిజంతో బ్లాక్ ఏర్పడింది. దీంతో రోగి ఎడమ వైపు ఒక లంగ్ పూర్తిగా పనిచేయకుండా అయిపోయింది. ఈ పరిస్థితుల్లో డాక్టర్ శ్రీధర్ కస్తూరి నేతృత్వంలో మినిమల్లీ ఇన్వేజివ్ విధానం మరియు ఓపెన్ సర్జరీని కలిపిన హై బ్రీడ్ చికిత్సా విధానంలో రోగి కుడి కాలు రక్త నాళం ద్వారా గుండె రక్తనాళం అయోర్టాలో బ్లాక్ అయిన ప్రాంతాన్ని మొత్తంగా చిన్న సైజు నుంచి పెద్ద సైజు వరకు వివిధ రకాల బెలూన్లు ఉపయోగించి ఎండోవాస్క్యులార్ గ్రాఫ్ట్ ఆమర్చి, ఎన్యురిజం ఎంట్రీ పాయింట్లు మూసివేయడం ద్వారా ఎన్యురిజం తిరిగి రాకుండా చేయడం, మెదడుకు రక్తం సరఫరా చేసే రక్తనాళాలు, కుడి, ఎడమ చేతులకు రక్తం సరఫరా చేసే నరాలకు గ్రాఫ్ట్ లు ఆమర్చి రక్త సరఫరా మేయింటేయిన్ చేయడం, కార్డియాక్ అరెస్ట్ చేసి, బాడీ టెంపరేచర్ తగ్గించి, మెదడుకు, గుండెకు రక్తసరఫరా ఆగకుండా చూస్తూ శస్త్రచికిత్సను ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మొత్తంగా 13 గంటల పాటు శస్త్రచికిత్సను విజయంతంగా నిర్వహించడం ఆరుదైన శస్త్రచికిత్సగా పేర్కొన్నారు.



ఇలాంటి హై రిస్క్ శస్త్రచికిత్సలు నిపుణులైన డాక్టర్లు, అన్ని సదుపాయాలున్న సెంటర్ తో పాటు టీం అప్రోచ్ ఉంటేనే సాధ్యం. ఈ రోగికి ఆయోడిన్ కాంట్రాస్ట్ ఇవ్వడం వల్ల కిడ్నీల మీద ఒత్తిడి, ఎడమ లంగ్ పనిచేయకపోవడంతో బ్రీతింగ్ సమస్యలను అదిగమిస్తూ ఈ కేసును సవాలుగా తీసుకొని విజయవంతంగా శస్త్రచికిత్సను నిర్వహించామని ఇప్పుడు రోగి ఆరోగ్యంగా ఉన్నాడని రెండు రోజుల్లో డిశ్చార్జి అవుతున్నాడని. తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ శైలేందర్ సింగ్, డాక్టర్ పి.ఎన్.రావు, డాక్టర్ సందీప్ జనార్ధన్, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ రాజారాం, డాక్టర్ ప్రణయ్, డాక్టర్ పార్థసారధి, డాక్టర్ కావ్య అన్నపరెడ్డి, హార్ట్ ఇన్సిస్టిట్యూట్ ఏవిపి చందర్ తేజావత్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచార హెూరులో జ్యోతి రెడ్డి ...

- బిఆర్ఎస్, బిజెపిలను నమ్మొద్దు -యువకుడు, విద్యావంతుడు నవీన్ యాదవ్ -మహిళలతో కలిసి జూబ్లీహిల్స్ గడపగడపకు ప్రచారం -కాంగ్రెస్ పథకాలను చూసి ఓటు వేయాలి -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ప్రజలు అండగా నిలవాలి -ప్రచారంలో హెూరెత్తిస్తున్న కాంగ్రెస్ నాయకురాలు -సూర్యోదయం టూ సూర్యాస్తమయం వరకు ప్రచారమే పరమావధి -తలకు కాంగ్రెస్ కండువాతో అందరి తలలో నాలుకల మారిన మహిళ నేత -నవీన్ యాదవ్ విజయాన్ని ఎవరు ఆపలేరు -మహిళా కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి జ్యోతి రెడ్డి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నవీన్ యాదవ్ గెలుపును ఆపడం ఎవరి తరము కాదని, తన గెలుపుతో జూబ్లీహిల్స్ అభివృద్ధి , చరిత్ర పుటల్లో నిలిచిపోయేలా ఉంటుందని హిమాయత్ నగర్ డివిజన్ కు చెందిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి రెడ్డి అన్నారు. గత వారం రోజులుగా నవీన్ యాదవ్ గెలుపు కోసం జూబ్లీహిల్స్ అంతట కాలికి బలపం కట్టుకొని ఆమె తిరుగుతున్నారు. మహిళా కాంగ్రెస్ నేతలను కలుపుకొని ప్రతి గల్లీ, ప్రతి చెల్లి, ప్రతి గడపను పలకరిస్తూ నవీన్ యాదవ్ గెలుపుతోనే జూబ్లీహిల్స్ లో మహిళా మణులకు రక్షణ దొరుకుతుందని వివరిస్తున్నారు. నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్ ప్రతి ఇంట పెద్దన్నగా దశాబ్దాల కాలంగా పేద, ధనిక తేడా లేకుండా అండగా నిలుస్తున్న విషయం ప్రతి ఓటర్ కు తెలుసునని ప్రచారంలో హెూరెత్తిస్తున్నారు. ప్రచారానికి తరలి వస్తున్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, అగ్ర నేతలు, కార్పొరేటర్ లు, మహిళ నాయకులు, విద్యార్థి ,యువజన నాయకులను సైతం ప్రచారంలో కలుస్తూ.. కల గోలుపుగా మాట్లాడుతూ ముందుకు సాగుతున్నారు.

## ఇంకా చేయాల్సింది చాలా ఉంది : డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇప్పటికే ఎంతో చేశాం. ఇంకా చేయాల్సింది చాలా ఉందని పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆమె గురువారం పాల్గొన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్ధతుగా సోమాజిగూడ డివిజనులోని ఎల్లారెడ్డిగూడలో ఎన్నికల ప్రచారాం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500లకే గ్యాస్ సిలిండర్,ఆరోగ్యశ్రీ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర పథకాల్ని లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వం పదేళ్లలో రాష్టాన్ని అప్పులకుప్పగా మార్చిందని ఆరోపించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానిక ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రష్యా విప్లవ 108వ వార్షికోత్సవ పండుగలను ఘనంగా జరుపుకోవాలి



### ప్రపంచ సోషలిస్టు మేధావుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్

వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃప్రపంచ ప్రజలందరి ఆకలి బాధలు తీరాలంటే సోషలిస్టులకు రాజ్యాధికారం దక్కాలని ప్రపంచ సోషలిస్ట్ మేధావుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచంలో మొట్ట మొదటి సోషలిస్టు విప్లవం రష్యా దేశంలో ఏర్పడి (7-నవంబర్- 1917 ) శుక్రవారం నాటికి 108 సంవత్సరాలు అవుతుందన్నారు. రాష్యా ప్రజలందరూ సోషలిస్టు వ్యవస్థలలో తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, చేయడానికి పని కల్పించబడిందన్నారు. రాష్యా దేశంలో ప్రజలందరికి ఉచిత విద్య, వైద్యం, న్యాయం దక్కిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడి దారి దోపిడి వ్యవస్థ వలన 73 సంవత్సరల తర్వాత రాష్యా దేశంలో సోషలిస్ట్ వ్యవస్థ కుప్పకూలిందని, ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడి దారీ వ్యవ స్థకు ప్రత్యామ్నాయం లేదన్న ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. 35 సంవత్సరాల అనంతరం పరిశీలిస్తే నేడు పెట్టుబడి దారీ వ్యవస్థ ప్రపంచంలో తీవ్ర సంక్షోభంలో కూరుకూపోయిందని, ప్రజా సమస్యలను పరిష్కరించలేని పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా ఆయా దేశాల్లోని శ్రీ లంక, బంగ్లాదేశ్ ఆఫ్ఘనిస్తాన్, నేపాల్ తదితర ఇతర దేశాల్లో యువత పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. చాలా దేశాలలో ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలను వ్యతిరేకించే ప్రభుత్వాలు అధికారంలోకి వస్తున్నాయన్నారు. భారత దేశం లోనూ నిరుద్యోగం, పేదరికం, కార్పోరేట్ విద్య, వైద్యం, ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ శక్తులకు అప్పగించడం సమాజంలో అసమానతలు పెరిగిపోవడం, మహిళలపై అఘాయిత్యాలు, కుల వివక్ష, అవినీతి, వ్యవసాయ సంక్షోభం తదితర అనేక సమస్యలు తీవ్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశ నిర్మాణంలో కీలక భాగస్వామ్యంగా ఉన్న అత్యధికం జనాభా కలిగిన బిసి సమాజం తీవ్రంగా అన్ని రంగాల్లో నష్టపోతు వస్తుందన్నారు. అక్టోబర్ రష్యా విప్లవం 108వ వార్షికోత్సవం లో ఈ సందర్భంగా నవంబర్ 7వ తేదీ 2025 న దేశ వ్యాప్తంగా గ్రామాలలో బడుగు బలహీనవర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగలాగా జరుపుకోవాలని డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భారత దేశంలో సోషలిస్టు రాజ్యం ఏర్పడితేనే ప్రజలందరూ సమానంగా జీవించగలరని అజయ్ కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఆ దిశగా దేశ ప్రజలు, యువత స్వచ్ఛందంగా ఉద్యమించాలని సూచిస్తు దేశ ప్రజలందరికి సోషలిస్ట్ విప్లవ అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

## కాంగ్రెస్‌లో చేరిన ఆర్ఎస్ కీలక నేతలు వేణుగోపాల్ యాదవ్, ముచ్చర్ల శ్రీశైలం యాదవ్





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. వెంగళరావునగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ యాదవ్, బీసీ యాదవ సంఘం అధ్యక్షులు ముచ్చర్ల శ్రీశైలం యాదవ్‌లు, తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ లో గురువారం అధికారికంగా చేరారు. ఈ చేరికతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరినట్లు పార్టీ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ స్వయంగా నేతలకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం స్థానిక కార్యకర్తలు, యువ నాయకులు, వీరాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరవడంతో విశేష ఆసక్తిని రేపింది."సేవే మా రాజకీయ ధ్యేయం" ‚ చేరిన నాయకుల అభిప్రాయం

కాంగ్రెస్‌లో చేరిన నేతలు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజల సమస్యలను తక్షణమే పట్టించుకొని పరిష్కరించేందుకు ముందుండి పనిచేస్తున్న నాయకుడు నవీన్ యాదవ్. ఆయన పారదర్శకత, అందుబాటులో ఉండే నాయకత్వం మా నమ్మకాన్ని గెలుచుకుంది. ప్రజా సేవే లక్ష్యంగా మేము కాంగ్రెస్‌ను ఎంచుకున్నాము," అన్నారు. బీఆర్ఎస్‌లో ప్రజల వినతి, సమస్యలు పలుమార్లు విన్నప్పటికీ అమలు స్థాయిలో మార్పు కనిపించకపోవడంతో, ప్రజలకు దగ్గరగా పనిచేసే కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నామని స్పష్టం చేశారు."ప్రజల కోసం పనిచేసే వారిని కాంగ్రెస్ ఎల్లప్పుడూ స్వాగతిస్తుంది" ‚ నవీన్ యాదవ్‌ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మాట్లాడుతూ,"ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారి మధ్యే కలిసి పనిచేసే నాయకులే నిజమైన బలం. వేణుగోపాల్ యాదవ్ గారు, శ్రీశైలం యాదవ్ గారి చేరికతో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ మరింత శక్తివంతమైన దిశగా ముందుకు సాగుతుంది. మన లక్ష్యం ఒక్కటే ‚ జూబ్లీహిల్స్ అభివృద్ధి %ఽ% ప్రజల సంక్షేమం," అని అన్నారు. అతను మరోసారి ప్రజలకు హామీ ఇస్తూ, రాబోయే రోజుల్లో మరింత మంది నాయకులు, యువత, సేవామనస్కులు కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. ఇది కేవలం ఎన్నిక పోటీ కాదు ‚ ప్రజల కోసం నడిచే అభివృద్ధి పోరాటం," అని తెలిపారు.కాంగ్రెస్‌లో చేరికతో ప్రాంతీయ రాజకీయాల్లో ఊపిరి పోసిన తీరు ఈ చేరిక కార్యక్రమం నియోజకవర్గ రాజకీయ వాతావరణాన్ని మరింత ఆసక్తికరంగా మార్చింది. బస్తీ ప్రాంతాల నుండి అపార్ట్మెంట్ సముదాయాల వరకు, ఈ మార్పుపై చర్చ మొదలైంది. స్థానిక ప్రజలు, కొత్తగా బలపడుతున్న కాంగ్రెస్ వ్యవస్థపట్ల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దశలవారీగా బలోపేతం అవుతున్నట్లు స్పష్టమవుతోంది. రాబోయే ఎన్నికల్లో ఈ చేరికలు పార్టీకి గణనీయమైన గా సహకరించనున్నాయనే అభిప్రాయం పలు వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# విద్యార్థుల గోసకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి

- ఫీజులు చెల్లిస్తే చదువుకుంటాం
- కమిటీలు కాదు ఫీజుల బకాయిలు ఇవ్వాలి
- కాంట్రాక్టర్ల నిధుల కేటాయింపుకు కమిటీలు వేసుకోండి
- వినూత్నంగా పుస్తకాలు పట్టుకొని చదువుకున్న విద్యార్థులు
- మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ మద్దతు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక , చదువులు సాగక తీవ్ర నిరాశలో ఉన్నారని, విద్యార్థుల ఘోసకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలోఫీజుల బకాయిలు వెంటనే విడుదల చేయాలంటూ గన్ పార్కు వద్ద విద్యార్థులు తమ నిరసన ఘోషను వినూత్న రీతిలో పుస్తకాలు చదువుతూ వెలిబుచ్చారు. నల్ల కండవాలతో ఫీజుల బకాయిలు చెల్లించాలని నిరసన తెలుపుతున్న విద్యార్థులకు సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మద్దతు తెలిపారు.ఫీజుల బకాయిలు ఇవ్వాలని,కమిటీల పేర్లతో కాలయాపన చెయ్యొద్దని విద్యార్థులు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. రూ.12 వేల కోట్లు ఫీజుల బకాయిలు చెల్లించకుండా, రాష్ట్ర ప్రభుత్వం 14 లక్షల 75 వేల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు.పేదలకు ఉన్నత విద్య అందరిని ద్రాక్షగా మారుతుందని ఆవేదన చెందారు.ఫీజు రియంబర్స్మెంట్ స్కీమ్ ఎత్తివేసే కుట్రలో భాగంగానే ఈ కోతలు, ఆంక్షలు కమిటీల పేర్లతో కాలయాపన సాగుతున్నట్లుగా తెలిపారు. కాలేజ్ యాజమాన్యాలు ఫీజుల బకాయిలు అడుగుతే విజిలెన్స్ దాడులు చేయిస్తూ బ్లాక్మెయిల్ చేస్తున్నారనీ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ప్రవేట్ కళాశాలలో దివాలా తీసి అధ్యాపకులకు జీతాలు చెల్లించలేకపోతున్నారాని సూచించారు.. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజుల బకాయిలు చెల్లించకుంటే రాష్ట్రాన్ని అగ్నిగుండం గా మారుస్తాం దానికి ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఇతర బీసీ నేతలు, విద్యార్థి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల బుద్ధి చెప్పాలి : మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధనలోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు స్పష్టం చేశారు

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల భాగంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేతృత్వంలో ఎర్రగడ్డ డివిజన్ లోని ప్రేమ్ నగర్ 379, 380 బూత్ లలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డమ్మీ బ్యాలెట్ ని చూపిస్తూ నంబర్ 3 మీద వోట్ వేసి బిఆర్ఎస్ అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్ అఖండమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేముల ఆంజనేయులు, రవీందర్రావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ చౌరస్తా లో కుంగిపోయిన రోడ్డు ..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : అశోక్ నగర్ చౌరస్తా లో ఇటీవల అకస్మాత్తుగా కుంగి పోయిన రోడ్డు ను గురువారం వాటర్ వర్క్స్ అధి కారులతో కలిసి గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పరిశీలించారు. సివరేజి పైప్ లైన్ పగిలిన కారణంగా, నీటి ప్రవాహం భూమి లోని మట్టి తడిచెంది అకస్మాత్తుగా కుంగి గుంత ఏర్పడిందని అధికారులు కార్పొరేటర్ కి వివరించారు. అదృష్టవశాత్తూ ప్రమాదంలో ఎవ్వరికీ హాని కలగలేదని కావున వెంటనే పగిలిన సీవరేజి పైప్ లైన్ కు మరమత్తులు జరిపి కుంగిన రొడ్డును మూసి యధావిధిగా రోడ్డును నిర్మించాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు.పనులు ముగిసే వరకు ట్రాఫిక్ కు స్వల్ప అంతరాయం కలుగుతుందని, స్థానికులు, వాహనదారులు, ప్రజలు సహకరించాలని కార్పొరేటర్ గారు కోరారు.కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ. వినయ్ కుమార్ గారు, వాటర్ వర్క్స్ డిజిఎం కార్తీక్ రెడ్డి, మేనేజర్ కృష్ణ మోహన్,వర్క్ ఇన్స్పెక్టర్ శంకర్ మరియు బిజెపి డివిజన్ ఉపాధ్యక్షుడు సురేష్ రాజు, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి అంత్యక్రియలకు పదివేల ఆర్థిక సాయం చేసిన పిట్టల నాగరాజు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు గురువారం వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు ఓ నిరుపేద అంత్యక్రియల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సాయం చేశారు. కాప్రా డివిజన్ సాయిబాబానగర్ కు చెందిన లక్మి నర్సమ్మ అనే వృద్ధురాలు కన్నుమూసింది. సమాచారం తెలుసుకున్న మైనంపల్లి హన్మం తరావు ఆదేశాలతో కాంగ్రెస్ నేత పిట్టల నాగ రాజు మృతురాలి పార్థీవ దేహాన్ని సందర్శిం చి పూలమాలతో ఘనంగా నివాళులర్పించా రు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. మృతురాలి కుటుంబీకులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. వారి పేద రికం చూసి చలించి, నర్సమ్మ అంత్యక్రియలు కోసం తన సొంతంగా పదివేలు రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల నాగ రాజు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్నారు. నేను చేసే ప్రతి సేవ నా మన సాక్షిని అనుసరించే చేస్తున్నానని తెలిపారు. పేదలకు సేవ చేయడంలో పీఎన్ ఆర్ గ్రూప్ సభ్యులు ఎల్లవేళలా ముందుంటారని తెలి పారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంప ల్లి హన్మంతరావు ఆశీర్వాదం, అండదండలు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉంటాయన్నా రు. అదే విధంగా పేదలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ తోడుగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. ఆర్థికంగానే కాకుండా మృతురాలి కుటుంబం మంచి చెడులు కూడా తాను చూసుకుంటానని నాగరాజు మాటిచ్చారు.



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు గత పది రోజుల క్రితం స్వర్గస్తులు కాగా గురువారం వారి దశదినకర్మ సందర్భంగా నార్సింగి లోని ఓం కన్వేషన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ పాల్గొని తన్నీరు సత్యనారాయణ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్

# కాంగ్రెస్ ను గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత నవీన్ యాదవ్‌దే

## మైనంపల్లి హనుమంతరావు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత ఆయన తీసుకుంటాడని మల్కాజిగిరి మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హనుమంతరావు కోరారు. గురువారం ఆయన, మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ లోని శ్రీనగర్ కాలనీ, సోమాజీగూడ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకా లను చూసి ఈసారి జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు నిచ్చి గెలిపించాలని కోరారు. కేసీఆర్ నేతృ త్వంలోని 10 ఏళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎలాం టి అభివృద్ధికి నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ ఎన్ని కల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే ఈ నియోజకవర్గం అభివృద్ధి చేసే బాధ్యతను నవీన్ యాదవ్ తీసు కుంటాడని మైనంపల్లి భరోసానిచ్చారు. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, కేసీఆర్ వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు.

ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల్లో ఇచ్చిన హమీలన్నీ దశల వారీగా నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో మల్కాజిగిరి బీ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, మౌలాలి, మల్కాజిగిరి, గౌతంనగర్ డివిజన్ ల అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, జీడి సంపత్ గౌడ్, గ్యార ప్రవీణ్, సీనియర్ నాయకులు పిట్టల శ్రీని వాస్, బీకే శ్రీనివాస్, చంద్రశేఖర్, పీవీ సత్య నారాయణ, పిట్టల నాగరాజు, సంతోష్ రాం దాసు ముదిరాజ్, ఆశ తదితరులు పాల్గొన్నారు

## మాగంటి సునీతా గోపీనాథ్ గెలుపే లక్ష్యం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : మాగంటి సునీతా గోపీనాథ్ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త పనిచేయాలని శంభీపూర్ క్రిష్ణ అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలోని ఎన్నికల ప్రచారంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థి దివంగత మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీతకి ఓటు వేయాలని కోరుతూ బోరబండ డివిజన్ లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు ఏ కష్టం వచ్చినా గోపన్న మీ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉండేవారని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్నిస్ కోర్ట్ టెండర్ రద్దు చేయాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కార్పొరేషన్ విధించిన వెయ్యి రూపాయల రుసుముకి మించి మూడింతలు వసూలు చేయడంపై తక్షణమే రాంబాబుకి టెన్నిస్ కోర్ట్ టెండర్ రద్దు చేయాలని ఆకుల సతీష్ కోరుతూ గురువారం నిజాంపేట్ కార్పొరేషన్ అదనపు మున్సిపల్ కమిషనర్ కి, రెవెన్యూ అధికారికి ఆకుల సతీష్ క్రీడాకారులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి నగర్ ఐదో డివిజన్లో టెన్నిస్ కోర్ట్ కోసం మున్సిపల్ కార్పొరేషన్ టెండర్ దక్కిచుకున్న రాంబాబు కోచ్ టెన్నిస్ కోర్ట్ కి నెలకి ప్రతి వ్యక్తి దగ్గర 1000 రూపాయలే వసూలు చేయాలని నిబంధన పెట్టిన, టెన్నిస్ ఆడుకోవడానికి వచ్చిన క్రీడాకారుల వద్ద నెలకి 3000 చెల్లించాలి, లేకుంటే టెన్నిస్ ఆడనీయనని ప్రజలని గత రెండు నెలలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. కొందరు క్రీడాకారులు తాము కార్పొరేషన్ విధించిన విధంగా 1000 రూపాయలు ఇస్తామని నిలదీయగా, టెన్నిస్ కోర్టు నా సొంతమని ఇక్కడికి మీరు రావద్దని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని, ఇష్టారాజ్యంగా మాట్లాడీ బెదిరించడమే కాకుండా టెన్నిస్ క్రీడాకారులపై బాచుపల్లి పోలీసులకు తప్పుడు ఫిర్యాదు ఇచ్చి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా టెన్నిస్ కోర్టు ప్రజలందరూ కార్పొరేషన్ విధించిన రుసుము ప్రకారం ఆడుకునే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, చందు, ముఖేష్ పాండు, శ్రీధర్, శివ శంకర్, రిషికేశ్ రెడ్డి, సుమన్, కిరణ్ కుమార్, విశ్వనాథ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశే ఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మౌలాలి,వినాయక్ నగర్ డివిజన్ లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు జూబ్లీ హిల్స్ నియోజకవర్గం లోని పలు కాలనీలలో ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. ఓటర్లను కలిసి ఈ నెల 11వతేదిన జరగబోయే ఉపఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపినాధ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ





కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు భాగ్యానంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, హేమంత్ పటే ల్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, బుద్ధి నర్సింగ్ రావు, నవాబ్, మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 8న జూబ్లీహిల్స్‌లో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

### ఆర్య వైశ్య సంఘాల ఆధ్వర్యంలో యూసుఫ్ గూడలోని మహమూద్ ఫంక్షన్ హాల్ లో శోభాయమానంగా కళ్యాణ మహోత్సవం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఆర్య వైశ్య సంఘాల ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం ఈ నెల 8వ తేదీ శనివారం నాడు యూసుఫ్ గూడలోని మహమూద్ ఫంక్షన్ హాల్ లో అత్యంత శోభాయమానంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 5:30 గంటల నుంచి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. నిర్వాహకుల ప్రకారం, కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దైవీయ కళ్యాణ మహోత్సవాన్ని దర్శించడం ద్వారా భక్తులకు శాంతి, ఆరోగ్యం, ఆనందం కలుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రత్యేక అవకాశాలు భక్తుల కోసం కళ్యాణ కార్యక్రమంలో పాల్గొనే జంటలకు నిర్వాహక సంఘం తరపున ప్రత్యేక కానుకగా నూతన వస్త్రాలు అందజేయనున్నారు. పాల్గొనేవారికి అందించబడే కిట్‌లో ఉన్నాయి.చీర %ಡ% పంచే / కండువా, స్వామివారి పవిత్ర చిత్రం, తీర్థం, ప్రసాదం, తలంబ్రాలు.అదేవిధంగా, కళ్యాణంలో పాల్గొనే జంటలు సాయంత్రం 4:00 గంటలకు వేదిక వద్దకు చేరుకుని వస్త్రాలు పొంది ధరించి తమకు కేటాయించిన స్థలాలలో కూర్చోవాలని నిర్వాహకులు సూచించారు.

## 42 శాతం రిజర్వేషన్లలో నాయి బ్రాహ్మణుల వాటా తేల్చాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు కల్పిస్తున్న 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో నాయి బ్రాహ్మణుల వాటాను స్పష్టంగా తేల్చాలని నాయి బ్రాహ్మణ జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పునంతల బాలకృష్ణ పేర్కొన్నారు. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ప్రధాన కార్యదర్శి నాగిళ్ల ప్రవీణ్ ,ఉపాధ్యక్షుడు బిక్షపతి, జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్, ట్రెజరర్ శ్రీకాంత్ ,కొత్తపల్లి రవిలతో కలిసి ఆయన మాట్లాడారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం ఈ వేదికను ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ జాతిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్షౌరశాలలకు 5 నుంచి 10 లక్షల లోన్ కల్పించాలని, హెల్త్ స్కీమ్స్ ప్రవేశపెట్టాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. వీరి రక్షణకు ప్రొటెక్షన్ యాక్ట్ ను ఏ ర్పాటు చేయాలని కోరారు. తక్షణమే నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులను కేటాయించాలని కోరారు.

## గ్లోబల్ ఫౌండ్రీస్ టెక్నికా 2025లో 'ఇండియా ఫౌండ్రీ కనెక్ట్'

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : గ్లోబల్ ఫౌండ్రీస్ (జీఎఫ్) ఇండియా, తన ప్రధాన సాంకేతిక సదస్సు లిలి'జీఎఫ్ ఇండియా టెక్నికా 2025' ని నవంబర్ 6న విజయవంతంగా నిర్వహించింది. ఈ సమావేశంలో కేంద్ర బిందువుగా నిలిచింది 'ఇండియా ఫౌండ్రీ కనెక్ట్' కార్యక్రమం. ఇది దేశంలోని ఫాబ్‌లెస్ సెమీకండక్టర్ స్టార్టప్‌లకు డిజైన్ నుండి తయారీ వరకు వేగవంతమైన ప్రోత్సాహాన్ని అందించేందుకు రూపొందించబడింది.

2024లో ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా స్టార్టప్‌లకు డిజైన్ కిట్లు (పీడీకేలు), గ్లోబల్ షటిల్ తయారీ, ఐపీ లైబ్రరీలు, ఇంజినీరింగ్ నైపుణ్యం వంటి వనరులు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రోగ్రాం భారత ప్రభుత్వ డిజైన్ లింక్డ్ ఇన్‌సెంటివ్ (డీఎల్ఐ) పథకంతో అనుసంధానమై, అర్హత కలిగిన కంపెనీలను సిలికాన్ ఆవిష్కరణల నుంచి వాణిజ్య తయారీ దిశగా వేగంగా తీసుకెళ్లడంలో తోడ్పడుతోంది. జీఎఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ జితేంద్ర చడ్డా (జేసీ) మాట్లాడుతూ "భారతదేశంలో దశాబ్దకాలంగా ఉన్న మా స్థిర ఉనికి, దేశ సెమీకండక్టర్ రంగంపై ఉన్న నిబద్ధతను చూపుతుంది. ఫౌండ్రీ కనెక్ట్ ద్వారా స్థానిక స్టార్టప్‌లు, ఓఈఎంలకు విస్తరించదగిన, నమ్మదగిన తయారీ అవకాశాలు అందిస్తున్నాము. ప్రభుత్వ డీఎల్ఐ పథకం మద్దతుతో, కంపెనీలను డిజైన్ నుండి తయారీ వరకు వేగంగా నడిపించడం సాధ్యమవుతోంది" అని తెలిపారు. జీఎఫ్ ఇండియా, ఈ సదస్సు కోసం ఐఈఎస్ఏ (ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ అసోసియేషన్), ఎస్ఈఎంఐ ఇండియాలతో భాగస్వామ్యం కొనసాగిస్తోంది. వీటి సహకారంతో స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, పరిశ్రమ భాగస్వామ్య నెట్‌వర్క్‌లతో అనుసంధానం పెరుగుతోంది. ఐఈఎస్ఏ, ఎస్ఈఎంఐ ఇండియా అధ్యక్షుడు అశోక్ చందక్ మాట్లాడుతూ,"స్టార్టప్‌ల నుండి గ్లోబల్ నాయకుల వరకు అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో మా కృషి కొనసాగుతోంది.

# జూబ్లీహిల్స్‌లో వేగం పెరిగిన కాంగ్రెస్ ప్రచారం

## వెంగల్‌రావు నగర్, కళ్యాణ్ నగర్, సిద్ధార్థ్ నగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార యాత్ర వేగం పెరిగింది. రాబోయే నవంబర్ 11న జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో, నియోజకవర్గంలోని వెంగల్‌రావు నగర్ డివిజన్, కళ్యాణ్ నగర్ (1,2,3,4 విధులు), సిద్ధార్థ్ నగర్, ఏజీ కాలనీ, టీబీ హాస్పిటల్ వెనుక బస్తీలు సహా పలు ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల్లో ప్రత్యక్షంగా మమేకమవుతూ, వారి సమస్యలను తెలుసుకోవడం, పార్టీ అభిప్రాయాలు తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ ఇంటింటి ప్రచారంలో అనేక మంది నాయకులు పాల్గొనడం జరిగిందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా, ప్రచారంలో మంత్రి అజారుద్దీన్, అసద్ బాబా, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయి దయానంద్, గద్వాల కాంగ్రెస్ ఇన్‌చార్జి సరిత తిరుపతయ్య యాదవ్, బీసీ జేఏసీ చైర్మన్ శ్రీశైలం యాదవ్, సినీ నటుడు హీరో సుమన్, మాజీ కార్పొరేటర్ మనోహర్, మహమ్మద్ యూసుఫ్ బాబా పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానం ఉన్న ప్రజలు భారీగా హాజరయ్యారు.

ఇతడు యువ నాయకుడు కాదుప్రజల ఇల్లు %-% ఇంటి వ్యక్తి" ౦ నేతల ప్రశంసలు

ప్రచార కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రజల మధ్యే పెరిగిన నాయకుడు అని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ ఎవరైనా సమస్యతో పిలిస్తే వెంటనే స్పందించే వ్యక్తి. రేయి, పగలు, సమయం అనే తారతమ్యం లేకుండా ప్రజాసేవ కోసం ముందుకు వచ్చే నాయకుడు. ఇటువంటి సేవాభావం ఉన్న నాయకుడికి అవకాశం దక్కాలి," అని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. అలాగే, జూబ్లీహిల్స్ అభివృద్ధి అడ్డంకులు, పాదచారి సమస్యలు, డ్రైనేజీ లోపాలు, బస్తీ ప్రాంతాల్లో ప్రాథమిక సదుపాయాల లేమిపై ఇంతకాలం ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసినట్లు ఆరోపించారు. ఈ సమస్యలకు ముగింపు పెట్టేది అభివృద్ధి దిశగా పాలన నడిపే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే," అని నాయకులు పేర్కొన్నారు.

నవంబర్ 11 ఎన్నికలు ౦ కీలకమైన మలుపు

నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధిని వేగవంతం చేయాలంటే, బస్తీ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందేలా చేయాలంటే, యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలంటే ౦ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం అత్యవసరం" అని పిలుపునిచ్చారు. రాబోయే నవంబర్ 11 ప్రత్యేక ఎన్నికల్లో, ప్రజలు చేతి గుర్తు పైన ఓటు వేసి ఘనవిజయంతో నవీన్ యాదవ్ గారిని గెలిపించాలని వారు కోరారు.ప్రజల్లో ఉత్సాహం ౦ మద్దతు స్పష్టంగా కనిపించిందిఈ ప్రచారంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం గమనార్హం. బస్తీల్లో, రహదారులపై, ఇళ్ల ముందు సమావేశాలు జరుగుతుండగా, ప్రజల స్పందనలో సహకారం, అభిమానం స్పష్టంగా కనిపించింది. చాలామంది నివాసితులు, నవీన్ యాదవ్ మళ్లీ వచ్చి ప్రాంతాల సమస్యల గురించి చర్చించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రచారం రూపం చూస్తే, జూబ్లీహిల్స్ నియోజకవర్గ రాజకీయ వేడి మరింత పెరిగినట్టే కనబడుతోంది. ప్రజలు ఈసారి నిజమైన సేవాభావం ఉన్న నాయకుని వైపు మొగ్గుచూపుతున్నారని కాంగ్రెస్ వర్గాలు నమ్ముతున్నాయి.

### నారా భువనేశ్వరికి గద్దె విజయనేత స్వాగతం – శాలువాతో సత్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:లండన్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును, గోల్డెన్ పికాక్ అవార్డును అందుకొని స్వదేశానికి చేరుకున్న నారా భువనేశ్వరికి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గద్దె విజయనేత స్వాగతం పలికారు. దేశం నాయకులు డా. పొగాకు జయరాం చందర్ ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు విజయనేత, వెంకటేశ్వర్‌రావు, టిడిపి అభిమానులతో కలిసి శంషాబాద్ విమానాశ్రయం వద్ద నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

### ఐఎస్బీ-పిజీపీ వైఎల్ విద్యార్థులకు భారతి ఎయిర్‌టెల్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ - బహువర్షాల ఫెలోషిప్ ఒప్పందం




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ) లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ ఫర్ యంగ్ లీడర్స్ చదువుతున్న విద్యార్థులకు మద్దతు అందించడానికి భారతి ఎయిర్‌టెల్ ఫౌండేషన్ బహువర్షాల స్కాలర్ షిప్‌ను ప్రకటించింది. దీనిని భారతి ఎయిర్‌టెల్ స్కాలర్ షిప్ పేరుతో నిర్వహించనున్నారు. ఈ ఒప్పంద పత్ర మార్పిడి కార్యక్రమంలో రాకేష్ భారతి మిట్టల్ (కో-చైర్మన్, భారతి ఎయిర్‌టెల్ ఫౌండేషన్ %ఁ% వైస్ చైర్మన్, భారతి ఎంటర్‌ప్రైజెస్), ప్రొఫెసర్ మదన్ పిళుట్ల (డీన్, ఐఎస్బీ), డీఎన్‌వీ కుమార గురు (సీనియర్ డైరెక్టర్ %-% అడ్వాన్స్‌మెంట్, అల్యూమ్ని %ఁ% ఎక్స్‌టర్నల్ రిలేషన్స్, %ూదీ%) పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ భారతి మిట్టల్ మాట్లాడుతూ: విద్య అనేది సామాజిక పురోగతి మరియు సాధికారతకు మూలస్తంభం. ఐఎస్బీ తో మా దీర్ఘకాలిక సంబంధం నేపథ్యంలో ఉన్నత విద్యను చేరుకోవాలనుకునే ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం మా గర్వకారణం. 'భారతి స్కాలర్స్' రేపటి నాయకులు, మార్పు తీసుకొచ్చే పథకర్తలు అవుతారు," అన్నారు. ప్రొఫెసర్ మదన్ పిళ్ళుట్ల మాట్లాడుతూ భారతి ఎయిర్‌టెల్ ఫౌండేషన్ చూపిన సానుకూల దృష్టి, సహకారం పట్ల మేము హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఈ స్కాలర్‌షిప్, అవకాశాలకు దూరంగా ఉన్న ప్రతిభ కలిగిన యువతను %ూదీ% నాయకత్వ శిక్షణ వ్యవస్థలో భాగం కావడానికి మార్గం సుగమం చేస్తుంది," అన్నారు.

# తాళ్లపాక అన్నమాచార్య సంగీత మహోత్సవం

- 'తందనాన - అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీలు 2025'
- డిసెంబర్ 20న అన్నమయ్యపురంలో గ్రాండ్ ఫినాలే



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తాళ్లపాక అన్నమాచార్య సంగీత వైభవాన్ని గుర్తు చేసే లక్ష్యంతో 'తందనాన – అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీలు 2025' గ్రాండ్ ఫినాలే డిసెంబర్ 20వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ దగ్గర ఎన్ఏసీ రోడ్డులో ఉన్న అన్నమయ్యపురంలో నిర్వహించనున్నట్లు అన్నమాచార్య భావన వాహిని వ్యవస్థాపక అధ్యక్షురాలు పద్మశ్రీ డాక్టర్ శోభా రాజు తెలిపారు. ఈ వివరాలు తెలిపేందుకు హైటెక్ సిటీలో ఉన్న సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నమాచార్య భావన వాహిని 1983నుంచి స్వచ్ఛందంగా సేవ చేస్తుందన్నారు. భక్తి సంగీతం ద్వారా భావ కాలుష్యాన్ని నివారించడం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. తానా తమవంతు సహకారం అందిస్తుందన్నారు. 'తందనాన' ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రాచుర్యం పొందాలన్నది తన అభిమతం అన్నారు. ప్రజలందరూ ఆధ్యాత్మిక జీవితం గడపాల న్నారు. అందుకు అన్నమాచార్య సంకీర్తనలకు మించినవి లేవన్నారు. భగవంతుడు అంటే ఒక విగ్రహం మాత్రమే కాదని, ఈ విశ్వంలో అణువణువు వ్యాపించిన చైతన్య శక్తిగా ఆయన తెలిపారన్నారు. ఈ సంకీర్తన పోటీలకు తందనాన అని నామకరణం చేయడానికి.. ఈ పాట మొదటి నుంచి పాడుతున్నా నని తెలిపారు. మొదటిసారి తిరుమల తిరుపతి దేవస్థానం కళాకారిణిగా 1978లో ఈ పాట పాడాన న్నారు. అప్పట్లో శాస్త్రీయ సంగీత విద్వాంసులు ఈ సంకీర్తనలు పాడితే అగౌరవంగా భావించేవారన్నారు. ఇప్పుడు అందరూ పాడుతున్నారని తెలిపారు.

ఈ పోటీ కోసం దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు దుబాయ్, సింగపూర్, అమెరికా సహా 12 దేశాల నుంచి 700 పైగా ఎంట్రీలు వచ్చాయన్నారు. వీటిని అనుభవజ్ఞులైన సంగీత నిపుణుల ప్రత్యేక జ్యూరీ బృందం అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తుందన్నారు. హైదరాబాద్‌లోని అన్నమయ్యపురం వేదికగా జరగనున్న గ్రాండ్ ఫినాలేలో ప్రముఖ ప్లే బ్యాక్ సింగర్లు కార్యక్రమాన్ని నడిపిస్తారన్నారు. అదే రోజు విజేతలను ప్రకటించడానికి ప్రత్యేక వేడుక నిర్వహించనున్నామని చెప్పారు. గ్రాండ్ ఫినాలేలో విజేతలుగా నిలిచే ముగ్గురు గాయకులకు మార్గదర్శి చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో, శైలజ కిరణ్ సహకారంతో గోల్డ్ మెడల్స్ ప్రదానం చేయనున్నామన్నారు. విజేతలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా విజయవాడలో జరిగే ప్రత్యేక వేడుకలో బంగారు పతకాలను అందజేయనున్నారని తెలిపారు. ఈ గ్రాండ్ ఫినాలేకు పరమపూజ్య చినజీయర్ స్వామి ప్రధాన అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. సంగీతం, ఆధ్యాత్మికత, కళలను ఆదరించే పలువురు విశిష్ట అతిథులుగా ఈ వేదికను అలంకరించనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం భక్తి, సంగీతం, సాంస్కృతిక ఏకత్వానికి ఒక మహోన్నత సమాగమంగా నిలవనుందన్నారు. జ్యోత్స్న కొంపల్లి, ప్రోగ్రామ్ డైరెక్టర్, తందనానా – అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీ 2025, సుబ్బా రావు, కార్యక్రమ సలహాదారు, తందనానా – అన్నమాచార్య అంతర్జాతీయ సంగీత పోటీ 2025బీ డా. నంద కుమార్, మేనేజింగ్ ట్రస్టీ, అన్నమాచార్య భావన వాహిని పాల్గొన్నారు. స్పాన్సర్‌షిప్‌లు, దాతృత్వ సహకారం కోసం సంప్రదించండి. అన్నమాచార్య భావన వాహిని (ఏబీవీ), అన్నమయ్యపురం, ఎన్ఏసీ రోడ్, హైటెక్ సిటీ, హైదరాబాద్. 91-98480 24042 info@annamacharyabhavanavahini.org మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

### జూబ్లీహిల్స్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో జొల్లు ఆనందరావు

## 2 వ సారి బరిలో



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా జొల్లు ఆనందరావు బరిలో నిలిచారు. 2023 ఎన్నికల్లో కూడా పోటీ చేసి, 2025 ఉప ఎన్నికల్లో కూడా బరి చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ని అభివృద్ధి చెయ్యాలంటే స్వతంత్ర అభ్యర్థుల తోనే సాధ్యమని, జూబ్లీహిల్స్ పైభవగాహన వున్న తన తోనే సాధ్యమవుతుంది పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారం లో ఉండి కూడా జూబ్లీహిల్స్ ని అభివృద్ధి చెయ్యలేదని, జూబ్లీహిల్స్ అభివృద్ధి పదేళ్లు వెనక్కి వెళ్ళిందని, నవంబర్ 11 నా జరిగే ఉప ఎన్నికల్లో 34 వ నెంబర్ లో డంబెల్స్ గుర్తుపై తనకు విటూ వేసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి చేయూతనివ్వాలని జూబ్లీహిల్స్ నుంచి పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థి జొల్లు ఆనందరావు విజ్ఞప్తి చేశారు.

# ఎల్లప్పుడు ప్రజల మంచి కోరే పార్టీ కాంగ్రెస్

▶▶ ఏఐసీసీ ఇన్‌చార్జ్ విశ్వనాథన్ ▶▶ దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు నేడు పరిష్కారాం అవుతున్నాయి : మంత్రి జూపల్లికృష్ణా రావు

▶▶ రాష్ట్ర అభివృద్ధి అలాగే ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం ▶▶ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఏ రాష్ట్రంలో అధికారం చేపట్టినా ముందుగా ఆ రాష్ట్ర ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలపై దృష్టి సారించి వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తు వస్తున్న పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ఒక్కటే అని ఏఐసీసీ ఇన్‌చార్జ్ విశ్వనాథన్ పేర్కొన్నారు. నవంబర్ 11 న జరగనున్న జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికలను పురస్కరించుకొని రహ్మత్‌నగర్ డివిజన్ లోని పలు బస్తీలలో ఆయన గురువారం పాదయాత్ర చేస్తు గడపగడపకు వెళ్ళి ప్రజా పాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను అలాగే ప్రజల శ్రేయస్సు మేరకు అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు రానున్న ఎన్నికల్లో ఎల్లప్పుడు మీకు తోడుగా ఉండే నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాడు. ప్రతీ ఒక్కరు హస్తం గుర్తుపై ఓటు వేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి మీ వంతు సహాకారం అందించాలని స్థానిక ప్రజలను విశ్వనాథన్ విజ్ఞప్తి చేశారు. ఇంకో ప్రక్క డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్, సంతోష్‌గిరి బస్తీలలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత 10 యేండ్ల బీఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు మౌలిక వసతుల సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన 22 నెలల కాలంలోనే ఇక్కడ నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తు 150 కోట్ల నిధులతో ప్రతీ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పాదయాత్ర చేస్తున్న క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుసుకున్న ప్రజా సమస్యలను ఎలా దూరం చేయగలుగుతామన్న విషయం పై పార్టీ పెద్దలు ఆలోచన చేసి ఆరు గ్యారెంటీల హామీ పథకాన్ని రాష్ట్ర ప్రజల ముందు పెట్టారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన సందర్భాలను గుర్తు చేసుకున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. అలాగే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని తప్పక నెరవ్చేతుంది. ఇందుకు మీరు చేయాల్సిందల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు అండగా ఉంటు రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి తెలంగాణ ప్రభుత్వానికి ఇంకొంత బలాన్ని చేకూర్చాల్సిన అవసరముందని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి భవాని శంకర్, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ వనితా ప్రశాంత్‌నగర్ వారిచే

▶▶ ప్రభుత్వ పాఠశాలలో ఒకేషనల్ ట్రైనింగ్ హాల్ నిర్మాణం ▶▶ హాల్‌ను ప్రారంభించిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ▶▶ సమాజ హితం వాసవి క్లబ్ లక్ష్యమన్న వాసవి క్లబ్ ప్రతినిధులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో వాసవి క్లబ్ వనిత ప్రశాంత్‌నగర్ తరపున క్లబ్ అధ్యక్షులు యెండూరి కృష్ణకుమారి, సుదర్శన్‌రావు ద ంపతులు విధ్యార్ధులకు ఉపయోగపడే సదుద్దేశ్యంతో సుమారు 12 లక్షల రూపాయల విలువ గల ఒకేషనల్ ట్రైనింగ్ హాల్ ను నిర్మించారు. ఇట్టి హాలు ప్రారంభోత్సవం కార్యక్రమం గురువారం జరిగింది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ముఖ్య అతిధిగా హాజరై హాలు ను ప్రారంబించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్ మాట్లాడుతూ పిల్లలకి భవిష్యత్తులో ఉపయోగపడే ఒకేషనల్ ట్రైనింగ్ హాల్ ని నిర్మించిన దాతలకు, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ చిల్లలూరి వేణుమాధవ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ పిల్లలందరూ ఈ ఒకేషనల్ ట్రైనింగ్ హాల్‌లో శిక్షణ పొంది ఉన్నత స్తాయికి వెళ్లారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటువంటి మహత్తర కార్యక్రమం ను పాఠశాల విధ్యారుధ్లు, ఆధ్యాపకుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. వాసవి క్లబ్ తరపున సారాబు అనంతం, శివ నాగేశ్వర్‌రావు, మల్లికార్జున్, విట్టా ధూరయ్య, వినయ సంతోషి, అల్లాడి పరమేశ్వర్‌రావు, జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, గోపాల్ దాస్ రాము, ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు-పిల్లలకు ఆరోగ్య సేవలు క్రమం తప్పకుండా అందించాలి : డిఎంహెచ్ఓ డా. వెంకటి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలో గర్భిణీ స్త్రీలను గర్భవతి కాగానే వెంటనే రిజిస్ట్రేషన చేయాలని, గర్భిణీలకు ఆరోగ్య సేవలు క్రమం తప్పకుండా అందించి, పరీక్షలనుకూడ విధిగా చేయించాలని,హై రిస్క్ గర్భవతులను గుర్తించి,నిరంతరం పరీక్షలు,ఆరోగ్య సేవలు అందించి,ఫాలో ఆప్ చేయాలని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటి కోరారు. పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి వ్యాధుల బారిన పడకుండా వంద శాతం పిల్లలకు సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. మహిళా ఆరోగ్య,ఆశా కార్యకర్తలు నిరంతరం గృహ సందర్శనచేసి, గర్భిణీ స్త్రీలు,పిల్లలు, బి.పి.,మధుమేహం, ఇతర వ్యాధులను సకాలంలో గుర్తించి, చికిత్స అందించాలన్నారు. క్లినికల్ ఏస్టాబ్లిష్‌మెట్ యాక్ట్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకుగాను జిల్లాలో యుపిహెచ్‌సి వారిగా రిజిస్టర్,రిజిస్టర్‌కాని హెల్త్ పెసిలిటీలను గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్‌ను,మెడికల్ ఆఫీసర్స్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీధర ప్రొగ్రామ్ ఆఫీసర్ డా. శ్రీకళా,డా. అశ్రితారెడ్డి,జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, సీనియర్ ఆఫీసర్, క్లస్టర్ సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డా. జయశ్రీ.,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్‌ను గెలిపించండి

జూబ్లీహిల్స్ అభివృద్ధికి సహకరించండి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో వెంగళరావునగర్ డివిజన్ సిద్ధార్థనగర్ వాసులతో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోఈ రెండు నెలల కాలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మున్ముందు మరింత అభివృద్ధి చెందాలన్నా, స్థానిక సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి, యువ నాయకుడు నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సినీ హీరో సుమన్, చిన్న శ్రీశైలం యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు కోనేరు చిన్ని, చిలకల వెంకటేశ్వరరావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




పొత్తూరి సుబ్బారావు ప్రకాశ కిరణాలు-సంపాదకీయాలను ఆవిష్కరిస్తున్న డా. కే వీ రమణా చారి విజయ బాబు బైసా దేవ దాసు! : ముషీరాబాద్ మేజర్ న్యూస్

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# లాయిడ్స్ ఆఫ్షోర్ గ్లోబల్ సర్వీసెస్ నుండి చారిత్రాత్మక రికార్డు

**హైదరాబాద్‌లో 1,00,000 కిలోల బియ్యం విరాళం!**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: లాయిడ్స్ బ్యాంకింగ్ గ్రూప్ యొక్క టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ అయిన లాయిడ్స్ ఆఫ్షోర్ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సమాజ సంక్షేమం పట్ల తమ నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని ప్రకటించింది. నవంబర్ 6, 2025న, ఈ సంస్థ కార్పొరేట్ దాతృత్వంలో సరికొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. హైదరాబాద్‌లోని బహుళ ప్రభుత్వేతర సంస్థలకు ఒకే రోజు అపూర్వంగా 1,00,000 (ఒక లక్ష కిలోలు) బియ్యాన్ని విరాళంగా ఇచ్చి దేశంలోనే ఒక చారిత్రాత్మక రికార్డును సృష్టించింది. లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, మేనేజింగ్ డైరెక్టర్ శిరీష వోరుగంటి ఈ ఘనతపై వ్యాఖ్యానిస్తూ, "ఈ చొరవ మా ముఖ్య విలువలనూ, అత్యవసరంగా అవసరమైన వారి జీవితాలలో అర్థవంతమైన మార్పు తీసుకురావాలనే మా నిబద్ధతనూ ప్రతిబింబిస్తుంది. లాయిడ్స్‌లో, నిజమైన పురోగతి కేవలం వ్యాపార విజయంతోనే కాకుండా, మనం సమాజంలో సృష్టించే సానుకూల ప్రభావంతో కూడా కొలవబడుతుందని మేము నమ్ముతాము. ఈ గొప్ప కార్యక్రమాన్ని సాకారం చేయడానికి కలిసి వచ్చిన మా బృందాలకు భాగస్వాములకు నేను గర్వపడుతున్నాను" అని అన్నారు. ఈ రికార్డును నెలకొల్పిన డ్రైవ్‌కు డా. విపుల్ సింగ్, డైరెక్టర్, హెడ్ ఆఫ్ పీపుల్ %ం% ప్లేసెస్తో సహా నాయకత్వ బృందం గట్టి మద్దతు ఇచ్చింది. ఇది కంపెనీ-వ్యాప్త సామాజిక బాధ్యత పట్ల అంకితభావాన్ని చాటుతుంది. లాయిడ్స్ ఆఫ్షోర్ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తన సేవలను విస్తరించడానికి వివిధ వ్యూహాత్మక సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజాలను ఉన్నతీకరించే ప్రయత్నాలను కొనసాగించడానికి కట్టుబడి ఉంది.

## పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో ..అనుమతులు రాని చోట భవన నిర్మాణ అనుమతులు జారీ చేయబడును..

**▶▶ చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మి నట్టు కోర్టు ఆర్డర్ ఉంది అంటూ.. భవన నిర్మాణ అనుమతులు జారీ చేసిన టౌన్ ప్లానింగ్ విభాగం**
**▶▶ సమాజంలో ఎన్నో స్కీమ్స్ , స్కామ్స్ మనం చూస్తూనే ఉంటాం, వారిలో నేర చరిత్ర కలిగిన వారే ఎక్కువ పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో కమిషనర్, టౌన్ ప్లానింగ్ ▶▶ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ల్యాండ్ గ్రాబర్స్ లాగా వ్యవహరిస్తూ నేరాలకు పాల్పడుతున్నారు**
**▶▶ మా అవినీతి కి అంతు లేదు మా పై చర్యలు తీసుకునే హక్కు లేదు ఎవరికీ**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇటీవల కాలంలో మనం ఎన్నో ఆర్థిక పరమైన నేరాలు చూస్తున్నాం ల్యాండ్ గ్రాబింగ్, బ్యాంక్ లోన్ మోసాలు ఇలా రకరకాలుగా ప్రజలను, ప్రభుత్వ రంగ సంస్థలను మోసం చేయడం , చీటింగ్ చేయడం బండారం బయట పడటం మనం సామాజిక మాధ్యమాల్లో, మీడియాలో మనం తరచుగా చూస్తూనే ఉన్నాం మోసానికి ప్రతి రూపం నకిలీ ధృవ పత్రాలు... పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 102 లో జీ.పి, లే ఔట్ లో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణ అనుమతులు జారీ చేసారు.. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు.... నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన భవన నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని అవినీతి, అక్రమాలు జరిగాయని ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగింది... ఈ అవినీతి అక్రమాలపై టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు వివరణ కోరగా కోర్టు ఆర్డర్ ఉంది, అందుకే అనుమతులు ఇచ్చాం అని వివరణ ఇవ్వడం జరిగింది.... కోర్టు ఆర్డర్ కాపీని పూర్తిగా పరిశీలిస్తే ఎక్కడ కూడా అనుమతులు ఇవ్వమని లేదు, డాక్యుమెంట్స్ ను పరిశీలించి దర్యాప్తు చేయమని కోర్టు ఆర్డర్, కానీ మన పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తీరు చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మే రకం... కోర్టు ఆర్డర్ ఉంది అంటూ, బహిరంగ భవన నిర్మాణ అనుమతులు జారీ చేసారు... ప్రజలు కట్టిన పన్నులతో ప్రభుత్వ జీతం తీసుకుంటూ అవినీతి, అక్రమాల్లో మునిగి తేలుతున్నారు.. కోర్టు ఆర్డర్ కాపీ చూపుతూ ల్యాండ్ గ్రాబర్స్ లాగా వ్యవహరిస్తూ... ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తూ నేరాలకు పాల్పడుతున్నారు... అవినీతి , అక్రమాల్లో సూత్ర దారులు ఎవరు, పాత్ర దారులు ఎవరు.. అందుకున్న చీకటి ముడుపుల విలువ ఎంత.... అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ధనార్జనే ధ్యేయంగా భావించి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, విధుల పట్ల బాధ్యత మరిచి.. మా అవినీతి కి అంతు లేదు మా పై చర్యలు తీసుకునే హక్కు ఎవరికి లేదు అనే చందంగా ఉంది అధికారుల తీరు... ఈ అవినీతి అక్రమాలపై సూర్య దిన పత్రికలో అక్టోబర్ 30 , నవంబర్ 3 న , వార్త కథనాలు ప్రచురించడం జరిగింది... ఈ అవినీతి బాగోతం పై ఉన్నతాధికారులు స్పందిస్తారో ఇవన్నీ షరామామూలే అని లైట్ తీసుకుంటారో లేదా శాఖ పరమైన చర్యలు తీసుకుంటారో మరో కథనంతో మీ ముందుకు..




## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ మాలలకు రిజర్వేషన్ లు లేకుండా చేసిందని, దీనికి ప్రతిఫలంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని మాలలు కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేసి బుద్ధి చెప్పాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘం జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జేఏసీ గౌరవ చైర్మన్ చెరుకు రామ్ చందర్ తో కలిసి ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్ట్ గైడ్లైన్స్ కు వ్యతిరేకంగా దళితులను వర్గీకరించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ద్రోహం గా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ కారణంగా మాలలతో పాటు 26 కులాలు నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, విద్య, ఉపాధి లో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ కనుసన్నల్లోనే వర్గీకరణ జరుగుతుంటే, మంత్రివర్గంలోని మాల నాయకులు మౌనంగా ఉండడం క్షమించరాని నేరంగా తెలిపారు. వర్గీకరణకు సహకరించిన షమీం అక్తర్ కు మానవ హక్కుల కమిషన్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ కట్టబెట్టడం దురదృష్టకరమన్నారు. మందకృష్ణ మాదిగ 56 కులాల తరపున కాకుండా మాలల తరుపున కూడా మాట్లాడాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఏడు డివిజన్లో మాల జేఏసీ తరపున నామినేషన్లు వేసిన పదిమందికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. 40 మంది మాల నేతలు నామినేషన్లు వేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా 30 మంది నామినేషన్లను తిరస్కరణకు గురి అయ్యేలా చేశాడని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సవరించకుంటే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ అంతు చూస్తామని ఆయన హెచ్చరించారు. చెరుకు రామ్ చందర్ మాట్లాడుతూ, మోసపూరిత వర్గీకరణ పై మాల మంత్రులు బట్టి విక్రమార్క, మల్లు రవి, వివేక్, స్పీకర్ గడ్డం ప్రసాద్ ల మౌనం ,తమ జాతికి తీరని ద్రోహం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ కనకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి నరసింహయ్య, గ్రేటర్ అధ్యక్షుడు చేర బాలకిషన్, విద్యార్థి అధ్యక్షులు మాదాసు రాహుల్ రావు, యువజన అధ్యక్షుడు వీరస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి బీజేపీ పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని కార్మికనగర్‌కు చెందిన బీజేపీ పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ చేరారు. కమలం పార్టీ స్థానిక మహిళా నేతలు శోభారాణి, జగదేవి, విజయ కుమారి, కమలాబాయి, లక్ష్మీ ఆ పార్టీ 50 మంది మహిళా కార్యకర్తలతో కలిసి భారాసా ఖానాపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్, రాష్ట్ర నాయకులు ఎంఏ.ముజీబ్, రహ్మత్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు బషీర్ సమక్షంలో గులాబీ కండువా వేసుకొని పార్టీలో చేరారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రత్యామ్నాయం బిజెపియే

**▶▶ సర్వేలు ఆమోదయోగ్యంగా లేవు**
**▶▶ బిఆర్ఎస్‌కు మూడోస్థానమే**
**▶▶ రాష్ట్రంలో 1,366 కోట్లతో ఎయిమ్స్ ఏర్పాటు జరుగుతుంది**
**▶▶ త్వరలోనే ప్రధాని మోడీ ప్రారంభోత్సవం**
**▶▶ జూబ్లీహిల్స్‌లో ఓడిపోతే సీఎం రేవంత్ ఏం సమాధానం చెబుతారు ▶▶ బిఆర్ఎస్ సైతం అభివృద్ధి చేసిందేమీ లేదు**
**▶▶ ప్రెస్ క్లబ్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీట్ ద ప్రెస్ పలు విషయాలు వెల్లడించారు**




హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం తో పాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ ఏకైక మార్గమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్
ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీట్ ద ప్రెస్ కార్యక్రమానికి హాజరై పలు విషయాలు వెల్లడించారు. ముందుగా నూతన కమిటీ కి అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి ప్రశ్న అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి వరికుప్పల రమేష్, ఉపాధ్యక్షురాలు అరుణ, సంయుక్త కార్యదర్శి హరి ప్రసాద్, ఈసీ మెంబర్లు ఉమా శ్రీనివాస్ రెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం నన్ను ఆహ్వానించినందుకు పెద్దలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నికలు జరగబోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలవలేదు. అయితే 2024 ఎన్నికల్లో బీజేపీ మూడో స్థానంలో నిలిచింది. తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం బీజేపీ మొదటి స్థానంలో నిలిచింది. బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది. అనేక సర్వేలు జరుగుతున్నాయి, కానీ అవి ఏవీ నమ్మదగినవి కావు. గత శాసనసభ ఎన్నికల్లో మా పార్టీ తరఫున పోటీ చేయడం జరిగింది. కానీ ఆ ఎన్నికల్లో ప్రధాన పోటీ రెండు పార్టీల మధ్యే ం ఒకవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్ , మరొకవైపు బీఆర్ఎస్ తరపున స్వర్గీయ గోపీనాథ్ అందువల్ల ఆ సమయంలో బిజెపి థర్డ్ ప్లేస్‌లో నిలిచింది. అయితే, ఆ తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్ బీజేపీ మధ్యే జరిగింది. బీఆర్ఎస్ పార్టీ అప్పటికి మూడవ స్థానంలోకి పడిపోయింది. వివిధ సంస్థలు సర్వేలు నిర్వహిస్తున్నా ం అవి నమ్మదగినవిగా కనిపించడం లేదు. అందుకే నేను ఆ సర్వేలను విశ్వసించడం లేదు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం చాలా ప్రాధాన్యత కలిగినది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్‌లో ప్రాతినిధ్యం వహించింది. హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరమని, ఇస్తాంబుల్, సింగపూర్, న్యూయార్క్, వాషింగ్టన్ డిసి పోలుస్తున్నా ం వాస్తవ పరిస్థితి చూస్తే దారుణంగా ఉంది. కొన్ని రోడ్లు వేసి, వాటిపై రంగులు వేసి, కొన్ని ఫ్లైఓవర్లు కట్టినంత మాత్రాన ఇది ఇంటర్నేషనల్ సిటీ అవదు. ఓల్డ్ సిటీ, గౌలిపుర, మలక్‌పేట్, అంబర్‌పేట్, ముషీరాబాద్, సికింద్రాబాద్, సనత్‌నగర్, బోరబండ ప్రాంతాల్లో పరిస్థితి భయంకరంగా ఉంది. ప్రధాన రోడ్లు కూడా దయనీయంగా ఉండగా, బస్తీల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. తెలంగాణ రాష్ట్రానికి అత్యధిక రెవెన్యూ హైదరాబాద్ నగరంలో నుండే వస్తుంది, అయినప్పటికీ ప్రధాన సివిక్ సంస్థలైన జిహెచ్ఎంసి హైదరాబాదు మెట్రో వాటర్ బోర్డు పద్ధతి తప్పకుండా పనిచేయడం లేదని నిర్ధారణ. కానీ ఈ రెండు సంస్థలు కూడా నిధుల కొరతతో బాధపడుతూ, తమ బాధ్యతలను నిర్వర్తించలేని స్థితిలో ఉన్నాయి. ఇప్పుడు ఈ ఎన్నికల్లో ప్రచార సరళి చూస్తే ం రెండు సంవత్సరాల క్రితం వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ, అలాగే ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ం ఈ రెండు పార్టీలు వెనుకబడిన పరిస్థితికి సమానంగా బాధ్యత వహించాలి. ఈ ఉపఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, వందల సబ్-గ్యారంటీలపై ఎక్కడా సమాధానం చెప్పడం లేదు. భారతీయ జనతా పార్టీ మాత్రం తన ప్రచారాన్ని బలంగా కొనసాగిస్తోంది. ప్రజల్లో బిజెపి కి మంచి స్పందన వస్తోంది. బీసీల సంక్షేమం కోసం రూ.1 లక్ష కోట్లు కేటాయిస్తామని, బీసీ డిక్లరేషన్‌లో ఘనంగా ప్రకటించారు. కానీ ఆ డిక్లరేషన్ ఇప్పటికీ అమలు దిశగా కదలలేదు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోతే ఈ పథకం ఎలా ఆగిపోతుందో రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.